
ఎన్టీఆర్ కృష్ణా
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఆదివారం 1 మార్చి 2026 పేజీలు 8




## దశాబ్దాలుగా వెంటాడుతున్న సమస్యకు

# శాశ్వత పరిష్కారం

**ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో ఏ.కొండూరు మండలానికి కృష్ణాజలాలు**

- జలజీవన్ మిషన్ కింద కిడ్నీ బాధితులకు కృష్ణాజలాలు అందించే పనులు పూర్తి
- కృష్ణానది నుంచి తాగునీరు అందించేందుకు పూర్తైన పైప్‌లైన్ ఏర్పాటు, ట్యాంకుల నిర్మాణం
- మొత్తం 38 ప్రభావిత ప్రాంతాలకూ ఒకేసారి నీరు అందించేలా ఏర్పాట్లు
- ఈ కార్యక్రమాన్ని మార్చి నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు లేదా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చే అవకాశం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** తిరువూరు నియోజకవర్గం ఏ.కొండూరు మండల ప్రజలకు తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో కిడ్నీ బాధితులకు స్వచ్ఛ జలాలు అందించేందుకు జలజీవన్ మిషన్ కింద సూమారు రూ.50 కోట్ల తో నిర్మిస్తున్న కృష్ణా జలాల ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. మండలంలోని 38 గ్రామాలకు 100 శాతం ఇంటింటా పైపు కనెక్షన్లు కల్పించే లక్ష్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ సీపీడబ్ల్యూఎస్ విస్తరణ పనులు వేగవంతం చేయించారు. ఏ.కొండూరు మండలంలోని 38 గ్రామాల్లోని 56,481 జనాబాకు 43 పాత ట్యాంకులు (ఓ.హెచ్.ఎస్.ఆర్ లు) రిపేరు చేయించటంతోపాటు, మిగతా 2లో

## అంతర్జాతీయ నాట్య కళా పీఠంగా..

# కూచిపూడి

అన్ని విధాలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం

కృష్ణా జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడిని అంతర్జాతీయ నాట్య కళా పీఠంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి 2



## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా

# నిరంతరం పనిచేస్తా

2

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా

# సైన్స్ ఎక్స్‌పో

వివరాలు లోపలి పేజీల్లో...



# సైకిల్‌పై విధులకు..

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రతి శనివారం సైకిల్ పై విధులకు హాజరవుతున్నారు.అంతేకాకుండా ప్రతి శనివారం కలెక్టరేట్లో ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్ పై రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపుకు సభ్యత్వాల నమోదు కీలకం

**ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యతకు పార్టీ సభ్యత్వాలే కొలమానమని, జనసేన ఉద్యమి సభ్యత్వాలు అత్యధిక సంఖ్యలో నమోదు చేయాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సాధకులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గాంధీ క్షేత్రంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో పిఠాపురం స్థాయిలో సభ్యత్వ నమోదు కావాలని కోరారు. ప్రణాళికతో ప్రతి గ్రామంలో జనసేన సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలో ఆశించిన భాగస్వామ్యం పొందాలంటే, సభ్యత్వ నమోదు కీలకం అన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ ద్వారా నామినేట్ పదవులు తీసుకున్న 175మంది అధినేత పవన్ కళ్యాణ్ మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



# నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తా

**శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**

**ఆదివారం సెలవు దినం కావటంతో ముందు రోజే పెన్షన్లు పంపిణీ**

**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో జరుగుతుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం ఉదయం ఆయన ఉంగుటూరు మండలం కొయ్యగూర పాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో 2.30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. అక్కడి నుండి పొణుకుమాడు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే, తానా సెక్రటరీ కసుకుర్తి రాజాతో కలిసి ఎన్ఆర్ఐ తానా తరపున పీ4 కార్యక్రమంలో భాగంగా రైతులకు 10 లక్షల రూపాయల విలువైన స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఎన్ఆర్ఐ తానా తరపున గన్నవరం నియోజకవర్గంలో పీ4 లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలి అని వారిని కోరారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటవ తేదీన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పెన్షన్లను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నామని తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా శనివారమే ఈ పంపిణీ చేపట్టామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 47,406 మంది లబ్ధిదారులకు 20 కోట్ల 38 లక్షల 66 వేల రూపాయల మొత్తాన్ని పెన్షన్ల రూపంలో అందజేసినట్లు వివరించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని నిలువుదోపిడీ చేశారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో గన్నవరం, బాపులపాడు మండలాలకు ఒకే తాసిల్దార్ ఉండటంతో అధికారం దుర్వినియోగం అయిందని, రెవిన్యూ రికార్డుల్లో భారీగా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించారు. గన్నవరంలో ప్రస్తుత ఎమ్మార్వో కబ్జా కోరల నుండి 35 ఎకరాల ప్రభుత్వ భూమిని రికవరీ చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూరల్ ప్రాంతానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కేటాయింపునకు సీఎం నుండి అంగీకారం లభించిందని, డిసిపి మురళి, స్థానిక తాసిల్దార్లతో స్థల పరిశీలనపై చర్చించామని తెలిపారు. రాబోయే రోజుల్లో నున్న పోలీస్ స్టేషన్ను ఎస్హెచ్ఓ పరిధిలోకి తీసుకురావడానికి, రామవరప్పాడులో సర్కిల్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గన్నవరంలో త్వరలోనే అన్న క్యాంటీన్ను ప్రారంభిస్తామని, రామవరప్పాడులో కూడా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నైనవరంలో కృష్ణా యూనివర్సిటీని, ఎయిర్పోర్ట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సీ-డాక్ ను తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, కేసరపల్లి గ్రామంలో పీ4 కార్యక్రమంలో భాగంగా హెచ్ సి ఎల్ వారి ఆధ్వర్యంలో ఎ ఐ డేటా సెంటర్ను మార్చ్ నెలాకరుకు ఏర్పాటు కానున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, సుంకర రాజేష్, సుంకర రాజేంద్రప్రసాద్, కొండరాంబాబు, కొలవేంటి నాగబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, తుమ్మల లత, పోతినేని రామకృష్ణ, దాసరి వెంకట బాపినీడు, కొరివి మాధవి, కొణిజేటి సాంబయ్య, కొల్లిపల్లి జైపాల్, పాతూరు రత్నాకర్, దాసరి నాగేంద్ర, తుమ్మల జగదీష్, యంగ్ ప్రొఫెషనల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలుగా వెంటాడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

12 కొత్త ట్యాంకులు (ఓ.హెచ్.ఎస్.ఆర్లు) నిర్మించటం జరిగింది. ఇబ్రహీం పట్నం వి.టి.పి.ఎస్ కెనాల్లో ఫిల్టర్ చేసి ఈ 55 ట్యాంకులకు (ఓ.హెచ్.ఎస్.ఆర్లు) శుద్ధి చేసిన నీటిని కుదప వరకు, అక్కడి నుంచి విస్సన్నపేట, గంపలగూడెం, కొండూరు మండలంలోని 38 గ్రామాల్లో ఇంటింటికి తాగునీటి సరఫరా చేయబడు తుంది. జల్ జవన్ మిషన్ కింద 2023 లో సుమారు 50 కోట్ల వ్యయంతో కృష్ణా జలాల ప్రాజెక్ట్ మంజూరు కాగా, గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా చేసింది. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్ కిడ్నీ బాధితులకు కృష్ణాజలాలు అందించాలనే లక్ష్యంతో తరుచూ ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో సమావేశాలు నిర్వహించి..పనులు వేగవంతం అయ్యే విధంగా కృషి చేశారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ట్రయల్ రన్కు ముందు ఆర్.డబ్ల్యు.ఎస్ (గ్రామీణ నీటి సరఫరా)తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ జనవరి 10వ తేదీ ఏ కొండూరు మండలం కోదూరు, పెద్ద తండా గ్రామాల్లో పర్యటించి స్వయంగా వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు, నాణ్యత, పైపు లైన్ ఏర్పాట్లు స్వయం పరిశీలించారు. మార్చి నెలలోనే కృష్ణా జలాల ప్రాజెక్ట్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇరువురిలో ఒకరు ప్రారంభోత్సవం చేసే అవకాశం వుంది.

**సీకేడీ గ్రామాలకు తాత్కాలికంగా ట్యాంకర్ నీరు**

ఏ.కొండూరు మండలంలో సీకేడీ ప్రభావం ఎక్కువగా వున్న 21 గ్రామాలకు కుదప సంప్ నుండి 4,000 లీటర్ల సామర్థ్యంతో ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజు తాగునీరు అందే విధంగా ఎంపీ కేశినేని శివనాథ్ ఏర్పాట్లు చేశారు. కృష్ణాజలాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే వరకు ట్యాంకర్లతో మంచి నీటి సరఫరా జరిగే విధంగా ఎంపీకేశినేని శివనాథ్ ఏర్పాట్లు చేశారు.

**కృష్ణాజలాలు సరఫరా అయ్యే 38 గ్రామాలు**

1. కుమ్మరికుంట్ల, 2. పాత రేపూడి, 3. కొత్త రేపూడి, 4. ఈస్ట్ మాధవరం,



5. వెస్ట్ మాధవరం, 6. మెట్ల తండా, 7. రేపూడి తండా, 8. కృష్ణారావుపాలెం, 9. మాన్సింగ్ తండా, 10. కేస్య తండా, 11. పెద్ద తండా, 12. చైతన్య నగర్, 13. చీమలపాడు, 14. వెంకట తండా, 15. లక్ష్మీపురం, 16. దీప్లా నగర్, 17. కరుణాపురం, 18. కొండూరు తండా, 19. ఎ.కొండూరు, 20. పాత కొండూరు, 21. అట్లప్రగడ, 22. గొల్లమందల, 23. గొల్లమందల తండా, 24. రామచంద్రాపురం, 25. కంభంపాడు, 26. కోదూరు, 27. మారేపల్లి, 28. గునిచింతలపాడు, 29. పోలిసెట్టిపాడు, 30. కోమటికుంట, 31. గోపాలపురం, 32. వల్లంపట్ల, 33. కొత్తూరు, 34. హెచ్/డబ్ల్యు ఆఫ్ హరిజనవాడ, 35. వద్దెర బజార్ ఆఫ్ వల్లంపట్ల 36. జీల్లకుంట 37. రెడ్డి బజార్ ఆఫ్ వల్లంపట్ల 38. జానలగడ్డ.

ఇంటింటా పైపు కనెక్షన్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుండటంతో ఎ.కొండూరు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఈ ప్రాజెక్ట్ తో శాశ్వత పరిష్కారం చూపించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అంతర్జాతీయ నాట్య కళా పీఠంగా కూచిపూడి



(మొదటిపేజీ తరువాయి)

చేస్తామని ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తామని అమరజీవి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఉపకులపతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో నగరంలోని వారి చాంబర్లో కూచిపూడి అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చెప్పిన అంశాలకు సమ్మతి తెలుపుతూ అన్ని విధాల సౌకర్యాలు కల్పించి కూచిపూడి నాట్యకళా పీఠాన్ని అంతర్జాతీయ నాట్య కళా పీఠంగాతీర్చిదిద్దుతామన్నారువేసవికాలంలో కోర్సులను 15 రోజులు, 21 రోజులు, మూడు నెలల కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆన్లైన్ కోర్సులను కూడా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.ఆడిటోరియం నిర్మించి అందులో కనీసం 50 గదులను ఏర్పాటు చేసి వసతి కల్పిస్తామన్నారు. త్వరలో అంతర్జాతీయ ఉత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో వృత్తిపరంగానే కాకుండా కొంతమంది అభిరుచిగా కూడా నేర్చుకునేందుకు వస్తున్నారన్నారు. అయితే అక్కడ రెగ్యులర్ కోర్సులే కాకుండా 15 రోజులు, నెల, రెండు నెలలు కోర్సులు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఆ విధంగా చేయడం వలన ఎంతోమంది ప్రముఖులకు కూడా కూచిపూడి నేర్చుకునే అవకాశం లభిస్తుందన్నారు. అంతేకాకుండా అక్కడ ఒక ఆడిటోరియం నిర్మించి వసతి కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం ఒక వాస్తు శిల్పిని గుర్తించి వారి ద్వారా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల నుండి సిఎస్ఆర్ నిధులు, దాతల నుండి ఫౌండేషన్ లను సంప్రదించి కావాల్సినన్ని నిధులు సమకూర్చుకోవడం జరుగుతుందన్నారు. కూచిపూడి గ్రామంలో రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్( ఆర్ జి ఎస్ ఏ) కింద 50 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత రహదారులు నిర్మించడం జరుగుతుందని, త్వరలో పూర్తికానున్నాయన్నారు. కూచిపూడి నేర్చుకున్న ప్రముఖుల జాబితాను కూడా సేకరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుండి ఏ ఏ పథకాలు జిల్లాకు పనికి వస్తాయో వాటి వివరాలు సేకరించాలన్నారు. పి.ఫోర్ లో భాగంగా 12 కుట్టుమిషన్లను మహిళలకు అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో మురుగునీటి వ్యవస్థ మెరుగుపరిచేందుకు 22 లక్షల రూపాయల వ్యయంతో ప్రతిపాదనలను సిఆర్డిఏ కి పంపామని వారి నుండి నిధులు రాగానే పనులు మొదలు పెడతామన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ ఛాంబర్ నుండి జడ్పీసీఈఓ కే.కన్నమ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్, భూగర్భ జల శాఖ అధికారి బిందు శ్రీ,, కూచిపూడి తహసిల్దారు మస్తాన్, ఎంపీడీవో సుహాసిని, కూచిపూడి నాట్య కళాకారులు వెంపటి సత్య ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అంకబాబు, స్థానిక నాయకులు అమర బలేశ్వరరావు, ఆన్లైన్లో ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, టూరిజం కన్సల్టెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపుకు సభ్యత్వాల నమోదు కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాల మేరకు పదవి – బాధ్యతను గుర్తించి అందుకు అనుగుణంగా తమ బాధ్యతగా పని చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, నామినేటెడ్ పదవుల వారు తమ గ్రామ సాధకులకు తప్పనిసరిగా లక్ష్య సాధనకు సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతకు పార్టీ సభ్యత్వాలే కొలమానం, పార్టీ బలం చూపించే ఆస్కారంగా గుర్తించాలని సూచించారు. దీనికి తోడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కూడా దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామంలో పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి పార్టీలో చేరే వారి సంఖ్య పెరిగేందుకు శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం అత్యధిక సభ్యత్వాలు సాధించాలని కోరారు. జనసేన అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రాం, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మర్రె గంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, డీసీ చైర్మన్లు, దేవస్థానం చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, టీసీ ఉపాధ్యక్షులు, ఆసుపత్రి డైరెక్టర్లు, నీటి సంఘాల డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాధకులు, ఐటీ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజుల శంకరరావు రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు.



# మోస్చిప్ క్యాంపస్ డ్రైవ్లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు 12 మందికి కొలువులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ ఫిబ్రవరి 28 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో 26-02-2026న గుడ్లవల్లేరు లోని ఎ.ఎ.ఎన్.ఎమ్ & వి.వి.ఆర్.ఎస్.ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో మోస్చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ప్రముఖ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ డిజైన్ సర్వీసెస్ సంస్థ వారు మోస్చిప్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించగా, ఈ క్యాంపస్ డ్రైవ్‌లో రాష్ట్రంలోని 10 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలు అయిన విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నందివాడ, గన్నవరం, రేపల్లె, కలిదిండి, అద్దంకి చెందిన విద్యార్థులు, గుడ్లవల్లేరు ఈఈఈ (ఇఇఇ), ఈసీఈ (ఇసిఇ) విభాగాల విద్యార్థులతో పాటు మొత్తంగా 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 12 మంది గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలను పొందడం విశేషం. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సంస్థ ఆకర్షణీయమైన వార్షిక వేతన ప్యాకేజీని ప్రకటించింది. మొదటి సంవత్సరానికి రూ. 2,40,000/-, రెండవ సంవత్సరానికి రూ. 3,00,000/-, మూడవ సంవత్సరానికి రూ. 4,25,000/-, నాలుగవ సంవత్సరానికి రూ. 5,25,000/-, ఐదవ సంవత్సరానికి రూ. 11,50,000/- వార్షిక వేతనంగా అందజేయబడుతుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మోస్చిప్ సంస్థకు భారతదేశంతో పాటు అమెరికా వంటి దేశాల్లో కూడా కార్యాలయాలు ఉన్నాయని, ఇది టెక్నాలజీ రంగంలో యువ ఇంజినీర్లకు మంచి అవకాశాలు కల్పిస్తూ, అధిక వేతనాలతో ఉద్యోగాలను అందిస్తున్న సంస్థగా పేరుపొందింది అని, ఈ సంస్థ నిర్వహించిన రిక్రూట్మెంట్ డ్రైవ్ ద్వారా అనేక మంది పాలిటెక్నిక్ విద్యార్థులు తమ కెరీర్కు బలమైన పునాది వేసుకునే అవకాశం పొందుతున్నారు అని పేర్కొన్నారు. అలాగే ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహణకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మోస్చిప్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొలువులు సాధించిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులను, ఈ ప్రాంగణ ఎంపికలు జరగడానికి ముఖ్య కారకులైన ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించిన విభాగాధిపతులు, అధ్యాపకులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు, సెక్రటరీ & కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ రావు, కో - సెక్రటరీ & కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, ప్రిన్సిపాల్ అభినందించారు.

# జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పేందుకు, పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, వారికి కావాల్సిన సహకారం అన్ని విధాల అందిస్తామని ప్రభుత్వ రాయితీలు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతులు ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి పరిశ్రమల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పాలసీ కింద జిల్లాలో 850 దరఖాస్తులు అందగా అందులో 755 దరఖాస్తులకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసి ఆమోదించామన్నారు. ఇంకను పెండింగ్లో ఉన్న 95 దరఖాస్తులను వేగవంత వాణిజ్యం కింద సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 2079 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా 897 దరఖాస్తులకు 8.26 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పీఎంఈజీపి పథకం కింద 239 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా అందులో 142 యూనిట్లు నెలకొల్పడం జరిగిందన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందం కుదుర్చుకున్న 12 భారీ కంపెనీలకు సంబంధించి అవసరమైన సౌకర్యాలను సత్వరమే కల్పించి పరిశ్రమలు నెలకొల్పుటకు చొరవ చూపాలన్నారు. ర్యాంపు కార్యక్రమం ద్వారా పరిశ్రమల నెలకొల్పుటకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాలు, కార్యశాలలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎం ఎస్ ఎం ఈ, నానో పార్కులు ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. పామర్రు నియోజకవర్గంలో అయినంపూడి 6.91 ఎకరాల్లో ఎంఎస్ఎమ్ఈ పార్క్ ఏర్పాటు చేయుటకు అన్ని పనులు వచ్చే మార్చి నెలాఖరిలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 5 ఎం.ఎస్.ఎం.ఇ యూనిట్ లకు 3 కోట్ల 97 లక్షల 40 వేల 467 రూపాయల పెట్టుబడి రాయితీ, అమ్మకం పన్ను తిరిగి చెల్లింపు రాయితీ, స్టాంపు డ్యూటీ తిరిగి చెల్లింపు రాయితీలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్ వెంకటరావు, ఏపీఐఐసీ జెడ్ ఎం బాబ్జి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాసరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి విద్యావేత్త కావాలి : ఎస్సై వేమన చందన

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ప్రతిభకు పేదలకు అడ్డు కాకూడదని, ప్రతి ప్రతిభావంతుడు ఒక విద్య వేత్త కావాలని, అప్పుడే సమాజంలో ఉన్నతమైన మార్పును అందిపుచ్చుకుంటుందని, స్థానిక ఎస్ఐ వేమన చందన శనివారం పేర్కొన్నారు. మండల పరిధిలోని కొడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 62వ వార్షికోత్సవం సందర్భంగా ఘంటసాల ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఒక దీపం ఒక గదికి వెలుగు నిస్తుందని, అదే ఒక చదువుల దీపం ఒక కుటుంబం యొక్క రూపురేఖలే మార్చేస్తుందని, అవిద్యను ఎవరు నిర్లక్ష్యం చేయకుండా, కృషి పట్టుదలతో చదివి వారి వారి గమ్యాలను చేరుకునేలా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే 10వ తరగతి మండలంలో మొదటి స్థానం సాధించిన వారికి రూ 2 వేలు నగదు ఇస్తానని ప్రకటించారు. అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి బందెల శ్రీనివాసరావు పమిడిముక్కల (సర్వేయర్) పదిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులు మొదటి బహుమతి రూ 3116/-లు, 2వ బహుమతి రూ 2,116/-లు 3వ బహుమతిగా రూ 1,116 లు గా ప్రకటించారు. అలాగే ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని జువ్వనపూడి కోమలి కానిస్టేబుల్ గా పనిచేస్తూ కరోనాలో మృతి




చెందడంతో ఆమె భర్త చందోలు వెంకటేశ్వరరావు ప్రతి సంవత్సరం రూ 20/- మెమొంటోలను విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్నట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీశ్వరరావు తెలిపారు. ఎస్సై వేమన చందనకు, సర్వేయర్ బందెల శ్రీనివాసరావు, చందోలు వెంకటేశ్వరరావు లకు విద్యా కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## రంజాన్‌లో శక్తివంతం కావటానికి మార్గదర్శకాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ బాధ్యతలను సమతుల్యం చేసుకుంటూనే, తెల్లవారు జాము నుండి సాయంత్రం వరకు 30 రోజుల పాటు ఉపవాసం ఉండటం శారీరకంగా శ్రమతో కూడుకున్నదిగా అనిపిస్తుంది. రోజంతా స్థిరమైన రీతిలో శక్తిని నిర్వహించడానికి కీలకమైంది. సెహ్రీలో మనం సమతుల్య, నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలపై ఎక్కువగా దృష్టి సారించవలసి ఉంటుంది. ఇవి శక్తిని నిలుపుకోవటానికి, అలసటను నివారించడానికి సహాయపడతాయి. పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు స్థిరమైన రీతిలో శక్తిని అందించటంతో పాటుగా దీర్ఘకాలిక సంతృప్తిని అందించడంలో సహాయపడతాయి. రోజంతా నిరంతర శక్తి కోసం కాలిఫోర్నియా బాదం, ఓట్స్, గుడ్లు, విత్తనాలతో కూడిన గ్రీకు యోగర్ట్, అరటిపండ్లను ఆహారంలో చేర్చుకోవాలని మ్యాక్స్ హెల్త్‌కేర్ రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దర్ సూచించారు.

## పదవీ విరమణ సందర్భంగా తుపాకుల వెంకటేశ్వరరావుకు ఘనంగా సన్మానం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తుపాకుల వెంకటేశ్వరరావు జోనల్ కమిషనర్ చాంబర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ శనివారం ప దవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి అసి స్టెంట్ కమిషనర్ -1 ఉదయ భాస్కర శర్మ చేతుల మీదుగా సర్కిల్-1 కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ యొక్క కార్యక్రమంలో మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్య క్రమంలో ప్రెసిడెంట్ దారా రాంబాబు, సెక్రటరీ ఎస్‌విఎస్ చలం, గౌరవ అధ్యక్షులు బి.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ మురళి, ట్రెజరర్ చదల నాగ రాజు, జాయింట్ సెక్రెటరీ జగదీష్ బాబు, జాయింట్ సెక్రెటరీ ప్రతాప్ కుమార్, కార్యవర్గ సభ్యులు గుర్రం వెంకటేశ్వరరావు, కిరణ్, గోపాలకృష్ణ, చేతన్, రత్నం, అశోక్, నీలమ్మ, కొమర కిషోర్, తేజ పాల్గొన్నారు.

## స్వచ్ఛతతోనే సమగ్ర అభివృద్ధి

ఎమ్మెల్యే కాగిత



**పెడన, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణ సాధ్యమవుతుందని స్వచ్ఛతతోనే సమగ్ర అభివృద్ధి చెందుతుందని స్వచ్ఛ ప్రధాని ప్రారంభిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కాకతీయ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం కూటమి నేతలతో కలిసి తమ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ రథాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది అభివృద్ధికి మూలమని, స్వచ్ఛత ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఇంటి నుంచి మొదలై వీధి, గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం వరకు పరిశుభ్రతను పాటించినప్పుడే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చనే అవగాహన ప్రజల్లో కల్పించడమే స్వచ్ఛ రథం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తూ స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వామిగా మారి తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని స్వచ్ఛ రథం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన ఏర్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు.



## కళాంజలి హై స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు

**పెడన మేజర్ న్యూస్ :** జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ఫిబ్రవరి 28 భారత ప్రభుత్వం ప్రకటించడంతో స్థానిక మఠం వీధిలో కళాంజలి హై స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించామని ఆ కళాశాల ప్రిన్సిపాల్‌కి దిలీప్ కుమార్ తెలిపారు. ఈ వేడుకలను స్థానిక కళాంజలి హై స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించారు. తొలుత సైన్స్ ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, మౌలాలి, ప్రమీల రాణి టీచర్లు పాల్గొని సర్ సి.వి. రామన్ పటానికి పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ సైన్స్ డే ను పురస్కరించుకుని ఆరవ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు 50 పైగా సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచామన్నారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించి ఆనందాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ కె. ప్రసన్నలక్ష్మి పర్యవేక్షించారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థులు పేరెంట్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## శ్రీ విజయ అకాడమీలో జాతీయ సైన్స్ దినోత్సవం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ విజయ అకాడమీలో ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవం నిర్వహించారు. ముందుగా నోబుల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన 250 పైగా సైన్స్ ప్రాజెక్ట్స్‌ను ప్రదర్శించారు. బిందు సేద్యం చంద్రయాన్ 3 హైడ్రో ఎనర్జీ మైక్రోస్కోప్ తెలుసుకో సోలార్ ఎనర్జీ చెట్ల యొక్క శాస్త్రీయ నామాలు వాటి ఉపయోగాలు వాటర్ రాకెట్ రక్త పరీక్ష మూత్రపిండాలు గుండె కాలేయం భూకంపాన్ని ముందుగా పసిగట్టే పరికరం లాంటి వినూత్న సైన్స్ ప్రాజెక్ట్స్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్‌ను ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు సందర్శించి వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ అధ్యాపకులు దివ్య,కోటేశ్వరరావు, రాజు, లీలారాణి, నీలిమ, యోనా, రేష్మ అస్లం భాష, హెప్సిబా, స్వాతి పర్యవేక్షించారు.

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా గన్నవరం కొత్తపేటలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో విద్యార్థులు సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ విజ్ఞాన ప్రదర్శనలు, నమూనాలు, ప్రయోగాలు ప్రదర్శించి విజ్ఞానంపై తమ ఆశక్తిని చాటుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎక్స్ పోని ఉషారామా ఇయినీరింగ్ కాలేజ్ ఇ.సి.ఇ డిపార్ట్మెంట్ హెచ్ ఓ. డి కె బాబురావు, అసిస్టెంట్ ప్రొఫీసర్ కిషోర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు గాయత్రీ, ఎ.జి.ఎం మురళీకృష్ణ, ఆర్ఐ ధీరేంద్ర, కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, డీన్ నరసింహులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులలో 9వ తరగతి విద్యార్థి కె.చందు తయారుచేసిన టెస్లా ప్రాజెక్టు ప్రథమ,7వ తరగతి చదువుతున్న వి.వి.శివరామ్ తయారు చేసిన ఎర్త్ క్వేక్ డిటెక్టర్ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అతిథులు చేతులుమీదుగా సర్టిఫికెట్, గోల్డ్ మెడల్స్ అందించారు.

## శ్రీచైతన్య స్కూల్లో సైన్స్ వేడుకలు



**చల్లపలి మేజర్ న్యూస్ :** పుస్తకాలలో ఉన్నదే సైన్స్ కాదని నిరంతరం తెలియని దాని గురించి సమాధానాలు వెతకటమే సైన్స్ అని చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీచైతన్య స్కూల్లో శనివారం సైన్స్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు విచ్చేసి ప్రసంగించారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలన్న తపన ఉన్న ప్రతి ఒక్కరూ సైన్టిస్టేనని అన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలను పరిశీలించారు. వాటి గురించి వివరాల అడిగి తెలుసుకుని పిల్లలి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.సురేష్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్లో 39వ జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు








**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి. ఆర్. ఎస్. ఆర్ గుడ్లవల్లేరు ఇం. మీ. హై స్కూల్లో 39వ జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి. ఎం. ఎస్. ఎస్. వి. హెచ్ ఇంజనీరింగ్ కాలేజ్, మచిలీపట్నం డాక్టర్ డి. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి సి.వి. రామన్, రామన్ ఎఫెక్టు కనుగొన్న కారణంగా, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటాము అని తెలియజేశారు. నేర్చుకోవడం అనేది సృజనాత్మకతకు దారి తీస్తుంది. సృజనాత్మకత జ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ యొక్క ఉపయోగాలు చక్కగా వివరించారు. సైన్స్ అంటే ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవడం అలాగే ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టం గుర్తించి వారి ఆశలకు ప్రాణం పోయాలని, గురువులను గౌరవించాలని, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడల్స్ ప్రదర్శన, పాటలు, నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన సైన్స్ ప్రదర్శన పోటీలలో విజేతలైన విద్యార్థులకు డి. శ్రీనివాసరావు, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కాలేజ్ ఫిజిక్స్ లెక్చరర్ కె. కిషోర్, కెమిస్ట్రీ లెక్చరర్ బి. రేఖ చేతుల మీదగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎన్ శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ వి. ఏ. కుంజుమన్, వైస్ ప్రిన్సిపాల్ జి. ఎం. సత్యబాబు, సైన్స్ టీచర్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వినూత్న ప్రదర్శనలతో ముస్తాబైన గన్నవరం నారాయణ పాఠశాల



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** గన్నవరం నారాయణ పాఠశాలలో శనివారం నేటి ఆధునిక కాలంలో విద్యార్థిగా పుస్తక విజ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా వారిలో ఉన్న సృజనాత్మకత అంశాలను వెలికి తీయడం కోసం, ప్రయోగాత్మక విద్యపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సైన్స్ ఎక్స్పోను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ భాషా వివరించారు. ఈ ప్రదర్శనలో ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సుమారు 150 ప్రాజెక్టులు పైగా ప్రదర్శించారు. ముఖ్యమైన ఆవిష్కరణలు పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగును అరికట్టే పద్ధతులు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రత్యామ్నాయాలు సోలార్ ప్యానల్స్ విండ్ మిల్స్, ట్రాఫిక్ నియంత్రణ కోసం సెన్సార్లు వినియోగం అంతరిక్ష జ్ఞానం చంద్రయాన్ ప్రాజెక్ట్ పై ప్రత్యేక ప్రదర్శన ఆలోచింప చేసే లైవ్ డెమోలు ప్రత్యక్షంగా అవి పని చేసే విధానాలు, అగ్నిపర్వతాలు ఏ విధంగా పేలతాయి, హైడ్రాలిక్ లిఫ్ట్,డీజే సిస్టం, వెల్డింగ్ ఫ్లేమ్ సెన్సార్ సిస్టం మొదలైనవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాక భవిష్యత్తులో శాస్త్రవేత్తలను తయారు చేసేటందుకు ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేస్తూ విద్యార్థులను వారికి సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ఏ. జి. ఎం.సత్తిరెడ్డి, విద్యార్థులను అభినందించారు. అకడమిక్ డీన్ నవీనా, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎక్స్‌పో



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** సెంట్రల్ నియోజకవర్గంలోని 58వ డివిజన్, అమెరికన్ హాస్పిటల్ సమీపంలో గల శ్రీచైతన్య స్కూల్, సింగ్ నగర్ బ్రాంచ్‌లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా శనివారం సైన్స్ ఎక్స్‌పో ఘనంగా నిర్వహించారు.యుకెజి నుండి 9వ తరగతి వరకు సుమారు 100 కు పైగా విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను ఆవిష్కరించారు. సోలార్ ఎనర్జీ, మానవ శరీర అవయవాల పనితీరు, నీటి శుద్ధి పరికరాలు, భారత భౌగోళిక అంశాలు వంటి విభిన్న అంశాలపై రూపొందించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమమహేశ్వరరావు సూచన మేరకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్ హాజరయ్యారు. ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలలో బిజీగా ఉన్న కారణంగా తన తరపున హాజరై విద్యార్థులను ఆశీర్వదించి వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఘంటా కృష్ణమోహన్ మాట్లాడుతూ స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులు టీచర్ల మార్గదర్శకత్వంలో రూపొందించిన ప్రతి ప్రాజెక్ట్‌లో ప్రతిభ, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం స్పష్టంగా కనిపిస్తోందని, ఈ ప్రాజెక్టుల్లోనే మీ భవిష్యత్తు కనిపిస్తోంది. ప్రాజెక్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని, అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రత్యేకంగా ఒక ప్రాజెక్ట్‌ను స్వయంగా సన్మానిస్తామని, ప్రైజ్ అనేది కేవలం బహుమతి కాదు, అది మీ కష్టానికి గుర్తింపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుమా కిరణ్, సాయి కిరణ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ భాగ్యలక్ష్మి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ దుర్గాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు పిరియ సోమేశ్వరరావు, కూర్మాపు దుర్గారావు, అలా తారక రామారావు, గోపి, వేల్పుల రాజేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలి



**కోడూరు: మేజర్ న్యూస్ :** విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోడూరు మండలం బడేవారి పాలెంకు చెందిన సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ బడే కిషోర్ బాబు రూ.8లక్షలు వ్యయంతో తమ స్వగ్రామం బడేవారి పాలెం జడ్పీ హైస్కూలుతో పాటు, ఉల్లిపాలెం జడ్పీ హై స్కూల్, లింగారెడ్డిపాలెం హైస్కూళ్లలో ఏర్పాటు చేశారు. బడేవారిపాలెం, ఉల్లిపాలెంల్లో సైన్స్ ల్యాబ్లను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖపట్నంలో చదువుకుని పరిశోధనా రంగానికి కీలకమైన రామన్ ఎఫెక్ట్ కనుగొని ఉన్నత స్థాయి ఖ్యాతి పొందిన సర్ సీవీ రామన్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. దాత బడే కిషోర్ బాబు సమకూర్చిన సైన్స్ ల్యాబ్ సద్వినియోగం చేసుకుని చిన్న వయసులోనే పరిశోధనా రంగంలో రాణించే స్థాయికి ఎదగాలని కోరారు. దివిసీమలోని ఎడ్లంకకు చెందిన మైనేని హరిప్రసాద్ అణు శాస్త్రవేత్తగా ఎదిగి, పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి, పద్మశ్రీ పురస్కారం అందుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో పేదరికాన్ని ఎదుర్కొని, వెనుకంజ వేయకుండా చదువుకుని ఉన్నతంగా ఎదిగి ఇప్పుడు తన స్వగ్రామంలోని పాఠశాలకు క్రమం తప్పకుండా సహాయం అందిస్తున్న దాత బడే కిషోర్ బాబును విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికాన్ని విద్యతో జయించి స్వగ్రామానికి సేవ చేస్తున్న దాత కిషోర్ బాబును సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, నేతలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గన్నవరంలో టైలర్స్ డే వేడుకలు



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా కృష్ణాజిల్లా గన్నవరంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నవరంలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూల మాల వేసి టైలర్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ట్రైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గసభ్యులు బి. వెంకటేశ్వరరావు, మల్లికా ర్జున, కె కృష్ణయ్య, డి.శ్రీనివాసరావు, బి సుబ్బారావు, బి వెంకట్రావు, బి ప్రసాద్ రాజా, నాని, ఏసు, డేవిడ్, డిసిహెచ్. కృష్ణ, పి మల్లి, రంగారావు, పాలయ్య, ఈశ్వర్, బి వెంకట రమణయ్య, ఈశ్వర్ షాన్ భాష, సర్దార్ చాన్ బాషా, జీలకరశ్రీను, ఆఫీస్, రాంబాబు, అశోక్, షేక్ బాజీ, చిత్రగోపాల్, బి శ్రీను, ప్రసాద్, డి ఈశ్వర రావు, బి వెంకట్రావు, తూతాపూర్ వెంకట్రావు, బూరి బాబు, రవి, శివాజీ, పి వెంకటేశ్వరరావు, విజయ్, జెకె, వలీ, భాష బ్రదర్స్, చిరంజీవి, సిహెచ్, సుబ్రహ్మణ్యం, శ్రీ లక్ష్మీ, ఆదిలక్ష్మి, రామలక్ష్మి, విజయ లక్ష్మి, రజిని, కుమారి, సుశీల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో 3 రోజులు స్వచ్ఛ రథం

### పొడిచెత్త యిచ్చి కిరాణా వస్తువులు తీసుకోండి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 01 నుండి 03 వరకు ఆది, సోమ, మంగళవారంలలో గుడ్లవల్లేరు గ్రామంలో స్వచ్ఛ రథం తిరుగుతుందని, గ్రామంలో ఉన్న ప్రజలందరూ తమ పొడి చెత్త ( డ్రై వేస్ట్) ప్లాస్టిక్, ఓల్డ్ బుక్స్, స్టీల్, కార్డ్ బోర్డు, అల్యుమినియం, ఐరన్, పేపర్ వంటివి స్వచ్ఛ రథానికి అందజేసి దానికి బదులుగా పప్పు, ఉప్పు, కారం, సబ్బు లాంటి కిరాణా వస్తువులు పొందవచ్చని గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ వేస్ట్ టు వెల్త్ కార్యక్రమంలో భాగమని, అందరూ సహకరించి మన ఊరిని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచుతూ నేడు మీ ప్రాంతానికి వచ్చే స్వచ్ఛ రథంకు పొడి చెత్త ( డ్రై వేస్ట్ ) ఇచ్చి కిరాణా వస్తువులు తీసుకోవాలని కార్యదర్శి నరసింహారావు కోరారు.

## ఘనంగా కీ.శే. వేణుగోపాలరావు 98వ జయంతి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల ఐటిసి కాలేజ్ ఆవరణలో ఆచార్య తుమ్మల వేణుగోపాలరావు 98వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ పాల్గొని ప్రసంగిస్తూ వేణుగోపాలరావు 1928న ఫిబ్రవరి 29న జన్మించారని, అందువలన 2028 ఫిబ్రవరి 29 న శత జయంతి ఉత్సవాలు రాష్ట్రములో పలుచోట్ల నిర్వహించ బడతాయన్నారు. మన దివి తాలూకా లో పేరెన్నిక గన్న ఇంజనీరింగ్ విద్యార్థుల గురువు వేణుగోపాలరావని, వారి స్వగ్రామం అయిన ఘంటసాల పాలెంలో కాంస్య విగ్రహ ప్రతిష్ట చేసి, వికాస కేంద్రం నిర్మించారని తెలియచేసి, విద్యార్థుల వేణుగోపాలరావు బాటలో నడచి ఉన్నతి పొందాలని తెలిపారు. ప్రిన్సిపాల్ పరచూరి రవి కుమార్, ఉపాధ్యాయులు నలికల విష్ణు, పెదపూడి ఇమ్మానుయేల్, సుజాత పాల్గొన్నారు

## 838 మందికి వైద్య పరీక్షలు



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ శ్రీ మండవ జానకి రామయ్య, సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో శనివారం జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 310 మందికి గుండె సంబంధిత పరీక్షలు కామినేని హాస్పిటల్స్ వారు నిర్వహించగా,80 మందికి రక్తనాళాల పరీక్షలు హర్ష వ్యాస్క్యులర్ సెంటర్ వారు నిర్వహించారు. అలాగే48 మందికి క్యాన్సర్ పరీక్షలు ఒమేగా అను హాస్పిటల్ వారు, 370 మందికి కంటి పరీక్షలు శంకర్ నేత్ర చికిత్సాలయం వారు, 30 మందికి దంత పరీక్షలు మనీషా డెంటల్ & ఇంప్లాంట్ సెంటర్ వారు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్.రామలింగేశ్వర రావు ప్రారంభించగా జయప్రద ఫౌండేషన్ మెంటార్ చెరుకూరి.చాముండేశ్వరి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి.పూర్ణచంద్రరావు, మండవ వెంకటేశ్వర రావు, మండవ వెంకటరావు, మండవ బుజ్జి కోటేశ్వరావు, ఈడే నాగేశ్వర రావు, శీలం బాబూ రావు, మండవ వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొని సహాయ సహకారాలందించారు. అలాగే మొవ్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వాలంటీర్లుగా వ్యవహరించారు.

# అందరికీ విద్య అదే ఆశయం

**ప్రతినెలా ప్రోత్సాహ బహుమతులు అభినందనీయం**

**ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ**




**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** విద్య అనేది అందరికీ అందాలనే ఆశయం చాలా గొప్పదని మాజీ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు ఆశయం అదేనని ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు.శనివారం లంకి శెట్టి బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ కార్యాలయంలో శాయన వీరభద్రయ్య – వీర రాఘవమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ఇరువురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు10,000 బహుమతులు అందజేశారు. వీరిలో ఒకరు స్థానిక ఎస్వీ పబ్లిక్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న మోహిత్ రాఘవ కాగా మరో విద్యార్థిని లేడి యాంప్తిల్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న బాల భద్ర రాజేశ్వరి అని తెలిపారు. వీరి ఇరువురికి ప్రోత్సాహక నగదు10,000 తో పాటు బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ ద్వారా విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అందరికీ విద్య అందాలనే శాయన సుశీలరావు ఆశయం చాలా గొప్పదన్నారు. ఇందుకోసం ఆయన తన తల్లిదండ్రులు పేరుమీద సేవా సమితి ఏర్పాటు చేసి నాలుగైదేళ్లుగా ప్రతినెలా ఈ ప్రోత్సాహక బహుమతులు అందించడం హర్షణీయమన్నారు. చదువు కోసం ఆయన చేస్తున్న సేవను ఆదర్శంగా గుర్తించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను అమలు చేస్తూ ప్రతిభ గల పేద విద్యార్థులకు సాయం చేయడం ఎంతో అభినందనీయమన్నారు.రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు మాట్లాడుతూ చదువు మనిషి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. ఆ వెలుగు కోసం విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు. అందరూ విద్యావంతుల కావాలనే తన తండ్రి ఆశయ సాధన కోసం తాను ప్రతినెలా ఈ ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామన్నారు. సమాజ వికాసానికి చదువు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఆ చదువు ఎవరికి అందని ద్రాక్ష కాకూడదన్నారు. ఆ తలంపుతోనే ప్రతిభగల విద్యార్థులను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ తదితరులు పాల్గొన్నారు.



## పాపారావుకు జనసేన సభ్యత్వం అందించిన సునీత

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేపట్టిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావుకు జనసేన పార్టీ సభ్యత్వ రెన్యువల్ ను కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత అందచేసారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చెన్నగిరి సత్యనారాయణ, లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ చైర్పర్సన్ కోట సుబ్బారావు, లంకమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యురాలు మతి శివ పార్వతి వీర మహిళ గుగ్గిలం గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకర్‌ను సత్కరించిన బార్ అసోసియేషన్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తొలి ప్రయత్నంలోనే ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ విజేతగా నిలిచి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ ఆఫీసర్ గా ఎంపికైన నరహరిశెట్టి భాను ప్రకాష్ ను అవనిగడ్డ బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. శనివారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అభినందన సభలో ప్రముఖ న్యాయవాది మాజీ ఏజీపీ నరహరిశెట్టి ఈశ్వరరావు కుమారుడు భాను ప్రకాష్ గ్రూప్1 లో అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా సెలెక్ట్ అయినందుకు అభినందించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అవనిగడ్డ ఆరవ అదనపు డిస్టిక్, సెషన్స్ జడ్జి ఏ పాండురంగారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కె అరుణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సహకా రఘురాం ప్రధాన కార్యదర్శి రాయపూడి వేణుగోపాల్ బడే వెంకట శేషగిరి విక్కుర్తి రామకృష్ణ, ఇమ్మడిశెట్టి లక్ష్మీనారాయణ పలువురు న్యాయవాదులు కోట సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వరావు పాలెంలో హనుమాన్ చాలీసా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని అశ్వరావు పాలెం గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత వైభవంగా జరుగుతుంది. 108 రోజులు పాటు రోజు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్న గా శనివారం 33వ రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు 11 రకాల నైవేద్యాలు సమర్పించారు. రేపల్లె సూరిబాబు మాధవి దంపతులు మాదాసు శరత్ బాబు నాగ స్వాతి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించి 108 గారెలతో వడలదండను సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

## వేదమంత్రాలు నడుమ యాగశాల ప్రవేశం

**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాట్య క్షేత్రం కూచిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న కళ్యాణోత్సవాల్లో భాగంగా మూడో రోజైన శనివారం దేవేరుల కల్యాణోత్సవాలకు శ్రీకారం చుట్టారు. శాశ్వత ఉభయదాతలు భాగవతుల లక్ష్మీ సూర్యప్రకాశరావు వసంతదంపతులు సాయంత్రం (హైదరాబాదు) యాగశాల ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలు నడుమ, రుత్వికుల మంత్రోచ్ఛరణలతో వాస్తు హోమం కలశ స్థాపన మండపారాధన అంకురార్పణ అగ్ని ప్రతిష్టాపన సకల దేవతల ఆహ్వాన పూర్వక ధ్వజారోహణ కార్యక్రమాల నిర్వహించారు. అలాగే శాశ్వత ఉభయ దాతలు భాగవతల సీతారామాంజనేయ శాస్త్రి లక్ష్మీ జ్యోతిర్మయి (అమెరికా) దంపతుల పరోక్ష పర్యవేక్షణలో గ్రామోత్సవము నందాదేవం అఖండ జ్యోతి కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత శ్రీ బాలా త్రిపుర సుందరి శ్రీరామలింగేశ్వర స్వామిని పెళ్లి కుమారుడ్ని పెండ్లి కుమార్తె చేయుటకు వేదాంతం వెంకటాచలపతి పౌత్రులు నూతన వస్త్రాలను అర్చకులు పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మ, పెనుమూడి సతీష్ కుమార్‌లకు అందజేశారు.

# మండలంలో మహారాష్ట్ర రెవెన్యూ అధికారుల అధ్యయన పర్యటన

## భూసర్వే, భూ రికార్డుల నిర్వహణ విధానాలపై పరిశీలన

**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా గన్నవరం మండలంలో మహారాష్ట్ర రాష్ట్ర రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారుల బృందం శనివారం అధ్యయన పర్యటన నిర్వహించింది. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డి.కె. బాలాజీ ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న భూసర్వే, పునఃసర్వే విధానం, భూ రికార్డుల నిర్వహణ, పేరు మార్పిడి ప్రక్రియలు, గ్రామవార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల అమలు విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు మహారాష్ట్ర అధికారుల బృందం రాష్ట్రానికి విచ్చేసింది. ఈ సందర్భంగా గన్నవరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అధికారులు భూ రికార్డుల డిజిటల్ నిర్వహణ, పునఃసర్వే ప్రక్రియ, రైతులు, ప్రజలకు పారదర్శకంగా అందుతున్న సేవలపై సమగ్ర అవగాహన పొందారు. అనంతరం గన్నవరం ఉప నమోదు కార్యాలయం, వెంకట నరసింహపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించి రెవెన్యూ, నమోదు శాఖల సమన్వయంతో ప్రజలకు వేగవంతంగా సేవలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పునఃసర్వే పూర్తయిన వెంకట నరసింహపురం గ్రామంతో పాటు పునఃసర్వే కొనసాగుతున్న గన్నవరం గ్రామాలను సందర్శించిన బృందం భూముల కొలతలు, సరిహద్దుల నిర్ధారణ, రైతుల అభ్యంతరాల పరిష్కారం, నోటీసుల జారీ, గ్రామ సభల నిర్వహణ తదితర



అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ కార్యక్రమంలో గుడివాడ రెవెన్యూ విభాగాధికారి జి. బాలసుబ్రహ్మణ్యం, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి పి. లక్ష్మణరావు, జిల్లా నమోదు అధికారి గోపాలకృష్ణమూర్తి, గన్నవరం తహసీల్దార్ కె.వి. శివయ్య, గన్నవరం ఉప నమోదు అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న పునఃసర్వే, భూ రికార్డుల ఆధునీకరణ, ప్రజాసేవల సరళీకరణ విధానాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మహారాష్ట్ర అధికారుల బృందం ప్రశంసించింది. రాష్ట్రాల మధ్య అనుభవాల మార్పిడి ద్వారా భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని అధికారులు అభిప్రాయపడ్డారు.

# డ్రగ్స్ బారిన పడితే జీవితం నాశనమే..




**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** డ్రగ్స్ బారిన పడితే జీవితం నాశనమేనని, ప్రతిఒక్కరూ డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత అత్యుత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండలో ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, పోలీసుశాఖ ఉన్నతాధికారులతో కల్సి డ్రగ్స్ పై దండయాత్ర పేరుతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి రాజశేఖరబాబు డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంపై ప్రజాప్రతినిధులను, ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తూ అందరినీ చైతన్య పరుస్తున్నారని పేర్కొన్నారు. 36 రోజులు 500 కిలోమీటర్లకు పైగా 'డ్రగ్స్ పై దండయాత్ర' పేరుతో సైకిల్ యాత్ర చేసిన మహిళా పోలీసులు రేవతి, హైమావతి, శైలజ, త్రివేణి, ఉషారాణిలను ప్రత్యేకంగా అభినందించారు. డ్రగ్స్ బారినపడి తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మత్తు పదార్థాలు వినియోగించడం నేరమన్నారు. ఒక్కసారి డ్రగ్స్ ఊబిలోనికి దిగితే బయటపడటం ఎవరి చేతుల్లో ఉండదన్నారు. వారి కుటుంబాలకు కూడా దూరం అవుతారని అన్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగం పట్ల విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడకుండా నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. విద్యార్థులు చక్కగా చదివి తమ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయేషా మీరా అస్థికలు కాదు న్యాయాన్ని సమాధి చేశారు

### ఆంధ్రప్రదేశ్ అహలే సున్నత్ జమాత్ రాష్ట్ర కన్వీనర్ అల్తాఫ్ బాబా



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఆయేషా మీరా హత్య కేసు న్యాయ వ్యవస్థకు మాయని మచ్చేలాగా మిగిలిపోయిందని, నిన్న ఆయేషా మీరా అస్థికలను కాదు న్యాయాన్ని సమాధి చేశారని తెలిపారు రాష్ట్ర అహలె సున్నతుల్ జమాత్ రాష్ట్ర కన్వీనర్ అల్తాఫ్ రజా.ఆయేషా మీరా హత్య కేసులో 18 సంవత్సరాల సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం నిందితులు తప్పించుకోవడం తీవ్ర అవమానమని అల్తాఫ్ రజా తీవ్రంగా ఖండించారు.ఈ తీర్పు ఆయేషా మీరా అస్థికలను ఖననం చేసినట్టే కాకుండా, న్యాయాన్నే ఖననం చేసినట్టుగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కేసు ద్వారా సమాజానికి, ముఖ్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. మానభంగాలు, అత్యాచారాలకు పాల్పడే వారు ఎలాగైనా తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీ ఆడపిల్లకు న్యాయం జరగదన్న భావనను అందరిలో ఉందని అన్నారు. ఇంతటి ఆధునిక సాంకేతికత, ఇన్ని చట్టాలు, వ్యవస్థలు ఉన్నప్పటికీ ఒక బి.ఫార్మసీ చదువుకున్న ఆడపిల్లకు న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడటం అత్యంత దౌర్భాగ్యకరమని అల్తాఫ్ రజా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును తిరిగి సమీక్షించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ తక్షణమే చర్యలు తీసుకోవాలని, దోషులను శిక్షించేందుకు అన్ని మార్గాలు అన్వేషించాలని ఆంధ్రప్రదేశ్ అహ్లే సున్నత్ జమాత్ కోరారు. మహిళల భద్రత, న్యాయం కాపాడే బాధ్యత ప్రభుత్వాలదేనని అల్తాఫ్ రజా స్పష్టం చేశారు.

# హనుమాన్ జంక్షన్‌లో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** అనాది కాలం నుండి సగటు మనిషి జీవనోపాధికి చేతి వృత్తులు ఎంతో ప్రాధాన్యత కలిగివున్నాయని హనుమాన్ జంక్షన్ టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మహమ్మద్ అక్బర్ షరీఫ్ సూఫి పేర్కొన్నారు. టైలర్స్ డే సందర్భంగా శనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభంలో టైలర్స్ ఆరాధ్య దైవంగా భావించే ఇలియాస్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహమ్మద్ అక్బర్ షరీఫ్ సూఫి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో టైలరింగ్ వృత్తి కూడా సాంకేతిక రంగంలో విశేష పురోగతి సాధించిందన్నారు. ఆధునిక యంత్రాల వినియోగంతో పనితనం, నాణ్యత పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్స్ సంక్షేమం కోసం పలు పథకాల ద్వారా కృషి చేస్తోందని, వృత్తిదారులు ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ తాడి శ్రీనివాసరావు, కార్యదర్శి బిట్రా రవికుమార్, రెడ్డి లత, వీరంకి శ్రీనివాసరావు, కొమ్మూరి సాంబశివరావు, ఫటాన్ షరీఫ్, వాయిలాల శైలజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సేవలో 25 ఏళ్ల విజయగాథ



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** విద్యా బోధనను సామాజిక బాధ్యతగా భావించి గత 25 సంవత్సరాలుగా క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న విశ్వకవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం కొమ్మినేని ముఖర్జీ, అనిత అభినందనీయులని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్డులోని ఎస్.వి. కళ్యాణ మంటపంలో విశ్వకవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ రజితోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 25 ఏళ్ల విద్యా ప్రయాణంలో విశ్వకవి పాఠశాల విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేసి అనేక మందిని ఉన్నత స్థానాలకు చేర్చిందన్నారు. పూర్వ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ ఉద్యోగులుగా వివిధ రంగాల్లో స్థిరపడటం పాఠశాల ప్రతిష్టను చాటుతోందన్నారు. ప్రైవేట్ సంస్థగా పాఠశాలను విజయవంతంగా నడపడం సాధారణ విషయం కాదని ప్రశంసించారు. కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ నూలు నరసింహారావు, ఎంఈఓ రామ్ బాలా సింగ్, కొమ్మ విజయ్, అప్పా స్టేట్ ప్రెసిడెంట్ గుళ్లపూడి మోహనరావు, అప్పా డెమోక్రాట్ జిల్లా అధ్యక్షుడు దుట్టా శివన్నారాయణ, జమాతే ఇస్లాం ఇంచార్జి షేక్ నసీర్, కాకులపాడు డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, చలసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం కొమ్మినేని ముఖర్జీ, అనిత దంపతులను విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలోని పలువురు మృతుల కుటుంబాలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాదు శనివారం పరామర్శించారు. రెడ్డిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గుడిపూడి వెంకట నారాయణ ఇటీవల మృతి చెందారు. ఆయన చిత్రపటానికి పుష్పములు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మృతి టీడీపీకి తీరని లోటని వ్యాఖ్యానించారు.జి.కొండూరు మండలంలోని ఆత్కూరు గ్రామానికి చెందిన నీటిసంఘం మాజీ అధ్యక్షురాలు నూతక్కి వెంకట సత్యవతి ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఆయా గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పరామర్శించారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## జి కొండూరు తహసీల్దార్ వెంకటేశ్వర్లకు ఘన సన్మానం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు పదవీ విరమణ చేయటంతో ఆయనను స్థానిక మండల నాయకులు ఘనంగా సన్మానించి కొండపల్లి జ్ఞాపికను అందజేశారు. మండలంలోని సున్నంపాడు గ్రామ సర్పంచ్ దేశం సుధాకర్ రెడ్డి, చెగి రెడ్డి పాడు గ్రామానికి చెందిన అధికార పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి లీల శ్రీనివాసరావు శనివారం సాయంత్రం స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనముగా సన్మానించారు. విధి నిర్వహణలో 35 ఏళ్ల పాటు రెవిన్యూ శాఖలో పనిచేసి అందరి మన్ననలు పొందటం అభినందనీయమని సుధాకర్ రెడ్డి, లీలా శ్రీనివాస రావులు పేర్కొన్నారు. తనను ప్రేమపూర్వకంగా ఆప్యాయంగా పలకరించి సన్మానం చేసిన సదర నాయకులకు తాసిల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పి.విజయకుమార్, ఆర్ ఐ వి. మణిందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ డే దినోత్సవం



**వత్సవాయి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ టైలర్స్ డే దినోత్సవ వేడుకలు ట్రస్ట్ చైర్మన్ చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగులను ముందుకు సాగాలని ప్రత్యేకించి మహిళలు తన కాళ్లపై తన నిలబడటానికి తన కుటుంబాన్ని పోషించుకోవడానికి కుట్టు మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇక్కడే కాదాని అంతర్జాతీయంగా కూడా జరుగుతున్న ఓ పెద్ద పండుగ లాంటిదని ఈ రంగంలో మహిళలందరూ రాణించాలని తెలియజేశారు ముఖ్య అతిథిగా వత్సవాయి గ్రామ ప్రముఖులు పెంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల కుట్టు మిషన్ తో పాటుగా వివిధ రంగాల్లో నైపుణ్యం సంపాదించిన ఆర్థికంగా ఎదగాలని ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్స్, వాటిలో కుటీర పరిశ్రమలకు కూడా చోటు ఉందని దిన్ని ఉపయోగించుకొని ఎదగాలని ఇప్పుడున్న సాంకేతికతను కూడా ఉపయోగించుకొని మహిళలు మరింత ఆర్థిక పరిపుష్టం కావాలని తెలియజేశారు. అనంతరం వత్సవాయి గ్రామంలోని సీనియర్ టైలర్స్ డీకొండ కృష్ణమూర్తి, సిద్ధంశెట్టి కృష్ణమూర్తిలను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వి. బేబీ సిహెచ్.కిరణ్మయి, వి.రమ విజ్ఞాన కేంద్రం సమన్వయ కమిటీ సభ్యులు సిహెచ్. జనార్దన్ రావు, ట్రస్ట్ కమిటీ సభ్యులు బి.రాము మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేతనకొండలో ముస్లిం సోదరులకు హిందువుల ఇఫ్తార్ విందు

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు గ్రామ పెద్దలు పత్రి బాబూరావు అల్లుడు శీను ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం మస్జిద్ వద్ద ఈ విందును ఏర్పాటు. ముందుగా మస్జిద్ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి సోదర భావంతో మెలగటమే మన సంస్కృతి యొక్క ప్రత్యేకత అని, గత కొన్నేళ్లుగా గ్రామంలోని ముస్లిం సోదరులతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, వారితో భాగస్వామ్యం అయ్యే విధంగా ఇఫ్తార్ ఏర్పాటు చేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ రహమతుల్లా,కో ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగులు మీరా,ముర్తి, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో శాస్త్రీయ విజ్ఞానానికి మార్గదర్శకంగా సైన్స్ ఎక్స్ పో










**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో స్థిరమైన భవిష్యత్తు కోసం, ప్రపంచ శ్రేయస్సు కోసం, ఆవిష్కరణ, సమగ్ర సాంకేతిక వృద్ధిపై భావితరాల వారు దృష్టి సారించాలనే ప్రధాన ఉద్దేశాన్ని తెలుపుతూ, విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ గొప్పతనాన్ని తెలియజేసి, విజ్ఞాన భరితంగా సైన్స్ ఎక్స్ పో నిర్వహించి, బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ మతం లేని సైన్స్ కుంటిది, సైన్స్ లేని మతం గడ్డిది సైన్స్ వాస్తవాలను పద్ధతులను వివరిస్తుంది. మతం నైతికతను ఉద్దేశ్యాన్ని అందిస్తుంది. ప్రజలు దైనందిన జీవితంలో ఉపయోగించే సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. భారతదేశంలో శాస్త్రీయ దృక్పథం ఉన్న ప్రతిపౌరులకు అవకాశం కల్పిస్తే ప్రతి పౌరుడు మెరుగైన, స్థిరమైన భవిష్యత్తును నిర్మించుకొని, బడ్డింగ్ సైంటిస్ట్ లుగా రూపొందించడానికి మార్గదర్శకం అన్నారు. సర్ సివి రామన్ ప్రేరణతో శాస్త్రీయ దృక్పధాన్ని, స్థిరమైన అభివృద్ధిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, విమర్శనాత్మకంగా ఆలోచించి, నమ్మకంగా ఆవిష్కరణలు చేయడానికి, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ప్రతి పౌరుడు శాస్త్రసాంకేతిక రంగంలో తమకంటు గుర్తింపు సంపాదించుకోవాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య కళాశాల పూర్వ విద్యార్థి లైఫ్ కేర్ అండ్ శ్రీకర హస్పటల్, గ్యాస్ట్రోని, లేజర్ సర్జన్. డాక్టర్ పి.వంశవర్ధన్ మాట్లాడుతూ జంక్ ఫుడ్స్, చాక్లెట్స్ తినడం వలన వచ్చే సమస్యలను తెలియజేశారు. మానవ జీవితంలో సైన్స్ గొప్పతనాన్ని తెలియజేశారు. విద్యార్థులు సుమారు 250ప్రాజెక్టులు ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. అందులో ఎక్సలేటర్,వాటర్ ట్రాన్సపరేషన్, జర్మినేషన్ ఆఫ్ సీడ్, ఫుడ్ పిరమిడ్, రైన్ వాటర్ హర్వెస్టింగ్, రెస్పరేటివ్ సిస్టమ్, గ్రీన్, గ్రావిటియనర్జీ, యాన్టిసూసైడ్ అలారమ్, లైవ్ డెమాన్ స్ట్రేషన్ ఆఫ్ హార్ట్స్, కిడ్స్, బ్రెయిన్, డియన్ఏ జంతు ప్రదర్శనశాల, సోలార్ అగ్రికల్చర్, టైప్స్ ఆఫ్ పొల్యూషన్ పలురకాల లైవ్ ప్రాజెక్టులు ఆకర్షణీయంగా నిలిచాయి. బెస్ట్‌ప్రాజెక్టులకు సర్టిఫికెట్లు, మెమెంట్స్ మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈజియం యం.మురళికృష్ణ, ఆర్ఐ జె.రాజేష్ బాబు, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సుధాకర్ ఐడియల్ స్కూల్‌లో సైన్స్ ఎక్స్ పో







**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్ ఐడియల్ స్కూల్ లో సైన్స్ ఎక్స్ పో వేడుకలు ఘనంగా నిర్వహించామని చైర్మన్ సుధాకరరెడ్డి తెలిపారు. శనివారం జరిగిన ఈ ఎక్స్ పోలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. తొలుత చెర్మన్ సుధాకరరెడ్డి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, టీచర్లు పాల్గొని సర్ సి.వి. రామన్ పటానికి పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్. సి.వి. రామన్, రామన్ ఎఫెక్టును కనుగొన్న రోజైన ఫిబ్రవరి 28 ను జాతీయ విజ్ఞాన దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని, ఆనాటి నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నా మని అన్నారు. ఈ సైన్స్ డేను పురస్కరించుకుని విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆసక్తిగా తిలకించి ఆనందాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు కనకదుర్గ, సంధ్య, శ్రీదేవి, కనకలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి, అనుష, గాయత్రి, శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్‌కు ఏపీ ఎన్జీజీఓ నేతల అభినందనలు



**విజయవాడ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులై శనివారం పదవీ బాధ్యతలు చేపట్టిన జి.సాయి ప్రసాద్ ను ఏపీ ఎన్ జి జి ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ నేతృత్వంలో పలువురు నాయకులు రాష్ట్ర సచివాలయంలో ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం విద్య వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక తదితర రంగాల పాటు అన్ని రంగాలలో అభివృద్ధి గణనీయంగా మెరుగుపడేలా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు సుపరిపాలన ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు ఉద్యోగులు అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్ జి జి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ, కోశాధికారి భారతి ప్రసాద్, ఉపాధ్యక్షులు షరీఫ్, జానీ బాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జానకి, సుబ్బారెడ్డి, సరస్వతి, రాజనీష్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ రాజ్యలక్ష్మి, ఏలూరు జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి రమేష్, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, అమరావతి క్యాపిటల్ సిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నుపాటి శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ దాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతీభను వెలికితీసేందుకు..

# డ్రీమ్ యంగ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ కృషి అభినందనీయం

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్దన్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతీభను వెలికితీసేందుకు డ్రీమ్ యంగ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ కృషి అభినందనీయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనర్ధన్ అన్నారు. నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం 13వ జాతీయ యువ అండ్ చిల్డ్రన్ అర్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఏరుగ్పుట చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆదిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. నేటి బాలబాలికలే రేపటి భావిభారత పౌరులు. మీ అందరూ ఎంతో మంది రేపు ఈ వేదిక మీదికి వచ్చే అర్హత సంపాదించే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు మీరు వేసేటటువంటి ఆలోచన, మీరు తీసుకునే నిర్ణయాలు, వేసే బీజాలను బట్టే మీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రమేష్ ప్రతి యేటా సంస్కృతిక కార్యక్రమాలు చిత్ర కళల పై వేలాది మంది విద్యార్థులను ప్రోత్సాహించి బహుమతులు అందజేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతుండటం అభినందనీయమని అన్నారు. జాతీయ యువ అండ్ చిల్డ్రన్ అర్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఏరుగ్పుట చేశారు. డ్రీమ్ యంగ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు దాగి ఉన్న అసాధారణ ప్రతీభను వెలికితీసేందుకు మా సంస్థ పనిచేస్తోందని తెలిపారు. వేలాది మంది విద్యార్థులను ప్రోత్సాహించి బహుమతులు అందజేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నామని తెలిపారు. కత్తులతో రాజ్యాలను గెలవచ్చుకోని కళతో మనస్సు గెలవచ్చునని అక్షరం పుట్టకముందే చిత్ర లేఖనం మొదలైంది. చిత్ర లేఖనం ద్వారా భావాన్ని తెలియచేయడమే సమజంలో మార్పులు తీసుకు రావచ్చునని తెలియచెప్పారు. ఏపి సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వీ విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో నేను కూడ మీలాగే బహుమతి వస్తుందా రాదా అని ఎదురు చూశానని తెలిపారు. సాధన ఏదైన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో 300 స్కూల్స్ కి చెందిన వేలాది విద్యార్థులు హాజరయ్యారు. సంప్రదాయ నృత్యాలు, చిత్రకళల పై విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలుగా నిలుచిన వారి ప్రోత్సాహించి ముఖ్య అతిధులు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసపత్రాలు చేశారు.. 1000 మంది విద్యార్థుల అద్భుతంగా వేసిన పెయింటిగ్స్ సందర్శన కోసం ఉంచారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆకాడమీ ఛైర్మన్ ఆర్ డి విల్సన్, ప్రముఖ కళా పోషకులు గోళ్ల నారాయణరావు, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాషా,యామిని, హిమబిందు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999